## నగరాభివృద్ధి సంస్థకు వర్తనీయాంశము

విషయము నంబరు :- 61

రి.క.నం.632/87, హెచ్-1,

విషయము:- మధురవాడ గ్రామములో గల సర్వే నం.356లో శ్రీ వి.ఆర్ గుప్తా, లేఔటు ఆమోదము గురించి ధరఖాస్తు దాఖలు చేసి యున్నారు - లేఔటు ఆమోదము గురించి.

- - - - -

మధురవాడ గ్రామ పంచాయితీ సర్పంచ్, శ్రీ వి. ఆర్.గుప్తా, మధురవాడ గ్రామములో గల సర్వే నం.356లో 10.00 ఎ. భూమికి లేఔటు ఆమోదము గూర్చి దాఖలు చేసిన ధరఖాస్తును పంపి యున్నారు.

పై లేఔటు ధరఖాస్తు పరిశీలించడ మైనది. మధురవాడ గ్రామములో గల సర్వే నం.356 నందు గల భూమి ప్రభుత్వ స్థలమై యున్నది. ఈ స్థలము ప్రభుత్వ సంబంధిత బాధితుడు అగు శ్రీ వి.ఎస్.గుప్తా, (శ్రీ వి.ఆర్.గుప్తా తండ్రి) గారికి ఒప్పగించడ మైనది. పై తెలియపరచిన ప్రభుత్వ సంబంధిత బాధితుని కుమారుడు పైన ఒప్పగించిన స్థలమును అమ్ముకొనుటకు జిల్లా కలెక్టరు, విశాఖ వారి నుండి అనుమతి పొంది యున్నాడు. నగరాభివృద్ధి సంస్థ తీర్మానం నం.198 తే 24-2-87 దీ లో పై స్థల యజమాని నుండి మార్కెట్ విలువ ప్రకారము కొనుటకు తీర్మానించడ మైనది. పై స్థలమును అధిక వ్యయముతో శ్రీ వి.ఆర్.గుప్తా, లేఔటు అభివృద్ధి చేయు చుండుట వలన పై స్థలము యొక్క మార్కెట్ ఖరీదు చాల ఎక్కువగా ఉండవచ్చు. ప్రభుత్వ సంబంధిత బాధితుల సీమలో ఒప్పగించిన స్థలమును జి.ఓ.ఎమ్.ఎస్ నం.1745/ రెవెన్యూ (బి) డిపార్టుమెంటు తే 28-8-1959 దీ బోధనానుసారము జిల్లా కలెక్టరు వారి లేఖ డి.డి.నం.5297/87, ఎ9, తే 21-5-87 దీలో శ్రీ వి.ఆర్.గుప్తాకు సర్వే నం.356 లో గల 10.00 ఎకరముల భూమిని అమ్ముకొనుటకు అనుమతి యిచ్చి యున్నారు.

పై స్థలమునకు ఆనుకొని ఉన్న స్థలంను మరియొక ప్రభుత్వ సంబంధిత బాధితునికి ఒప్పగించి యుండిరి, అతను కూడ ఆ స్థలమును సెంట్రల్ ఎక్సైజు ఎంప్లాయిస్ లేఔటు వేసుకొను నిమిత్తము వారికి అమ్మి వేసినాడు. నగరాభివృద్ధి సంస్థ వీరి లేఔటును తిరస్కరించినది. కాని వారు హైకోర్టు ద్వార నిర్ణయించబడిన కాల పరిమితిలో లేఔటు ఆమోదించి వారికి విడుదల చేయువలెనని ఆజ్ఞలు జారీ చేయ బడినవి. ఈ విషయము నగరాభివృద్ధి సంస్థ ఆమోదమునకు ఉంచడ మైనది. పైన తెలియ పరిచిన లేఔటును సమీపించుటకు ఎన్.హెచ్.5 నుండి మార్గము కలదు.

ఎకో డవలప్మెంటు ప్లానులో గల రోడ్ల సముదాయమును దృష్టిలో ఉంచుకొని, ప్రతి పాదిత లేఔటును తయారు చేయుట జరిగినది.

పై ఆసామి డవలప్మెంటు చార్జీస్ క్రింద 10.00 ఎకరముల భూమిని రూ. 20,232/- లు ఈ ఆఫీసు రసీదు నం.25042/251, తే 9-6-87 దీన చెల్లించి యున్నారు.

(2వ పేజి)

-29-



అందు వలన ప్రతిపాదిత లేఔటు తయారు చేయడ మైనది. ఈ లేఔటులోని ముఖ్యాంశములు క్రిందతెలియ పరచడ మైనది.

| | | | |
|---|---|---|---|
| స్థల విస్తీర్ణ మొత్తము | | 10.00 ఎకరములు. | |
| ప్లాట్లు విస్తీర్ణము | ఎ. 5.98 | 59.80 శాతము | |
| రోడ్ల విస్తీర్ణము | ఎ. 3.30 | 33.00 '' | 40.20 శాతము |
| ఖాళీ స్థల విస్తీర్ణము | ఎ. 0.72 | 7.20 '' | |
| | ఎ. 10.00 | 100.00 శాతము | |

ప్లాట్ల సంఖ్య 90.

| | | |
|---|---|---|
| ప్లాట్ల సైజు | 50' ఇంటు 80' | 12 |
| | 40' ఇంటు 70' | 53 |
| | 40' ఇంటు 60' | 25 |
| | | 90 |

నిర్ణీత పరిధి లో తయారు చేసిన ప్రతిపాదిత లేఔటు సంతృప్తికరముగా ఉన్నది. అందువలన పైన తెలియ పరచిన విషయమును, నగరాభివృద్ధి సంస్థకు తెలియ పరుచుచూ, శ్రీ వి.ఆర్.గుప్తాకు ఒప్పగించిన ప్రభుత్వ భూమిలో, లేఔటు ఆమోదముగురించి చేసుకొన్న ధరఖాస్తుపై ఆమోదము తెలియ పరచవలెనని కోరడ మైనది.

61

61. మార్గదర్శక సూత్ర పరిధిలో యున్న యెడల లేఔట్‌ను ఆమోదించవలసినదిగా ఉపాధ్యక్షుల వారిని నియామకం చేయుచూ తీర్మానించడమైనది.

(signature)

అధ్యక్షులు.